


# ఫలించని ప్రేమ అను కథారాజము

'అరణి'

మెడికల్ కాలేజీలో జేరిన ముప్పై మూడు రోజులకు, అనగా క్లాసులు మొదలుపెట్టిన మూడో రోజున, లేక రామారావు క్లాసుకు వెళ్లిన మొదటి రోజున, అతనికి ఛడన్‌గా జ్ఞానోదయం అయింది. (అప్పుడు రామారావు అమాయకుడు. నోట్లో వేలుపెట్టినా కొరకడని పెద్ద రు మిక్కిలి మెచ్చుకునే వాడు) ఆ వు సదరు జ్ఞానోదయం (భామో ప్రేమోదయం) పొంది, పిదప గో చాలా సార్లు పడి, భవం సంపాదించిన ప్రేమారావుగా డు. ప్రేమారావు ర్వాంతర్యామి. అప్పారావు జీవితం అప్పుల కంకితమైనట్లే ప్రేమారావు జీవితాన్ని ప్రేమకు అంకితం చేసాడు. ఉదయం లేచింది మొదలు రాత్రి పడుకునేవరకూ అతను ప్రేమిస్తూనే ఉంటాడు. పడుకున్న తర్వాత అతను కలల్లో ప్రేమిస్తాడు. ప్రేమే జీవితం. ప్రేమే ప్రపంచం. అంతా ప్రేమమయం, అన్న సూత్రాని కాధారం అతని జీవితం.

ఈనాడు కాలేజీలో ఎవరైనా ఎవరినైనా ప్రేమించదలిస్తే తక్షణం ప్రేమారావు అనుమతి పొందాలి. తన కేసు ఆయనకు విన్నవించుకుని, తగిన ముడుపు చెల్లించి, పిదప ప్రేమారావు ఆశీస్సులు అందుకుని అప్పుడు కార్యరంగంలోకి ప్రవేశించాలి. ఆ ఆశీస్సుల ఫలమేమో గాని ఇప్పటికి పాతిక ప్రేమవివాహాలు జరిగినయ్ ఆ చేతులమీద. కాని, ప్రేమారావు ప్రేమ ఎన్నడూ ఫలించదు. ఫలించకూడదు కూడాను. అతని ప్రేమల్లో ఏ ఒక్కటైనా ఫలించి అతని పెళ్లి జరిగితే, ప్రేమించడానికి అతనికింక అవకాశం ఉండదు. కనుక ఇతరుల ప్రేమలు ఫలింప జెయ్యడానికే అన్నట్టు అతని ప్రేమ లెప్పుడూ ఫలించలేదు. అందుకతనెప్పుడూ బాధపడలేదు కూడాను. 'అంతా మన్మథేచ్ఛ' అంటాడు.

అలనాడు బుద్ధిమంతుడైన రామారావు, ఇలనాటి ప్రేమారావుగా ఎట్లు మారెను అన్నది మిక్కిలి క్లిష్టసమస్య. దానికి జవాబు తెల్పుకోవాలంటే ప్రేమా

రావు ప్రేమకథలన్నీ వినాలి. షెర్లాక్ హోమ్సు అనుభవాలు డాక్టర్ వాట్సన్ చెప్పినట్లే, రామారావు ఉరఫ్ ప్రేమారావు ప్రేమలు నే చెబుతాను. రామారావు మొదటి ప్రేమ గురించి వినేముందు అతని బాల్య జీవితం గురించి తెల్సుకోవడం చాలాముఖ్యం. ఆడపిల్లలకీ, మొగపిల్లలకీ తేడా తెలిని వయస్సంతా అమ్మాయిల స్కూల్లో చదువుకున్నాడు రామారావు. తీరా ఆ తేడా తెలిసే వయసొచ్చేటప్పటికి, అతన్ని కేవలం అబ్బాయిల మార్కు స్కూల్లో చేర్చేసారు వాళ్ల నాన్నగారు. సదరు కాన్వెంట్ స్కూలు ఆడపురుగుల కలితంగా వో కీకారణ్యంలో ఉండడంవల్ల, ఆడపిల్లల విషయం మర్చిపోయి ఏం చెయ్యాలో తోచక చదవడం మొదలెట్టాడు రామారావు. ఆ చదవడం చదవడం ఆపకుండా యూనివర్సిటీకి ఫస్టొచ్చేసి, రికమండేషన్ లేకుండా మెడికల్ కాలేజీలో సీటు సంపాదించేసి, విశాఖపట్నం బండెక్కేసాడు. అవ్విధంగా బుద్ధిమంతుడైన రామారావు, మొదటిరోజున క్లాసుకెళ్లి నదమూడు మెట్లెక్కి భోజరాజ సింహాసనంలా ఉన్న ఆఖరు బెంచీలో ఆఖరు సీట్లో కూర్చున్నాడు. కూర్చుని క్లాసునొకసారి తిలకించాడు. ఒక్కసారి కళ్ళు మిరుమిట్లు గొలిపాయ్. తక్షణం భామోదయం అయిందతనికి. కళ్లముందు సుమారు యాభైమంది అమ్మాయిలు రకరకాల రంగుల్లో మెరిసిపోతున్నారు.

ఆ విధంగా భామోదయం అయిన తక్షణం రామారావుకి వాళ్ల నాన్నమీద కొండంత కోపంకూడా కల్గింది. ఇన్నాళ్ళూ ఇన్నేళ్ళూ తాను పోగొట్టుకున్న అనుభవం తల్చుకుంటే చచ్చేంత ఏడుపొచ్చింది. ఆ ఏడుపూ, కోపం మిళితం చేసి అతను ఆక్షణమే కో ఎడ్యుకేషన్ యొక్క అవసరాన్నిగూర్చి ఒక వ్యాసం కూడా వ్రాసాడు. (అది తెలుగు సాహిత్యంలోని అనేక అముద్రిత వ్యాసరత్నాల జాబితాకెక్కి పోయిందనాడే) వ్యాసాన్ని పూర్తిచేసి తలెత్తిన రామారావుకి ఏం చెయ్యాలో తోచలేదు. అంతమంది అమ్మాయిల్ని ఒకేసారెప్పుడూ చూడలేదాయె! పోని మిగతావాళ్ళేం చేస్తున్నారా అని పరకించాడా? వెధవది ఒకళ్లో ఒకళ్ళు కబుర్లు చెప్పుకుంటున్నారు. యూస్‌లెస్ ఫెలోస్. యాభైమంది అమ్మాయిల్ని ఎదురుగా ఉంచుకుని ప్రక్కవాడితో కబుర్లు చెప్పడమా? 'మరేం చెయ్యాలి?' అని వెంటనే అడిగింది రామారావు అంతరాత్మ. దాని నెత్తిన్నో మొట్టికాయేసి, అమ్మాయిల క్లాసిఫికేషన్ మొదలెట్టాడు రామారావు. క్లాసిఫికేషన్ అయిదు విధములు. ఒక నక్షత్రం అనగా పూర్–బాగోలేదన్న మాట. రెండు ఫరవాలేదు మూడు బాగానే వుంది నాలుగు బాగుంది. అయిదు చాలా బాగుంది. ఒక్కో అమ్మాయికి కళ్లతోనే నక్షత్రాలు తగిలిస్తున్న రామారావు కళ్ళు వో కళ్ళజోడు దగ్గర అకస్మాత్తుగా ఆగిపోయాయి. ఆ కళ్లజోడు వెనుక కళ్ళు, తన కళ్లల్లోకి చూస్తున్నట్టు అతనికి అనుమానం కల్గింది. తక్షణం కంగారూ కల్గింది. వెంటనే కళ్ల లెవెల్ దించి కళ్లజోడుక్రింద పరికించాడు చీర లేదు. 'తురక పిల్లేమో?' అనుకున్నాడు సల్వార్, కమీజ్ చూసి 'బాగుంది' అనుకున్నాడు.

పిదప 'చాలా బాగుంది' అనుకున్నాడు.

'బ్యూటిఫుల్', అన్నాడు మరోసారి చూసి.

'ఫైవ్ స్టార్స్. అయిదు నక్షత్రాలు' అన్నాడు తక్షణం.

'ఐ లవ్ హర్. నేనామెను ప్రేమిస్తున్నాను,' అనుకున్నాడు మరుక్షణం మనస్సులో?

ఆ నాడంతా పాపం రామారావు, కళ్లజోడు వెనుక కళ్లల్లోకి చూస్తూ మధురామ భూతులతో గడిపాడు.

* * *

అది సార్ రామారావు మొదటిసారి ప్రేమలో పడ్డ వైనం.

అంతవరకూ అమాయకుడైన రామారావు కళ్ళజోడు పంజాబీ పిల్లను చూడగానే ప్రేమాయకు డయ్యాడు, (మనలో మన మాట, నాకు మాత్రం ఆ అమ్మాయి అచ్చు కోతిపిల్లలా కన్పిస్తుంది సార్! ఆ అమ్మాయిలో ఏం చూసి ప్రేమించాడో వాడు. ఏమోలెండి! జిహ్వకో రుచి).

సదరు పంజాబీ పిల్ల పేరు మీరా.

ఆ పిల్ల కళ్ళు. కళ్లజోడులోంచి ఏడి కళ్ళనెలాగూ చూసాడు?

ఆ అమ్మాయి కూడా రామారావును ప్రేమించిందా?

రామారావు ప్రేమ ఎలా విఫలమయింది?

* * *

సాయంత్రం చల్లగా ఉంది.

వయసులో ఉన్నవాళ్ల హృదయాలు వేడిగా వున్నాయ్.

రోడ్డుమీద కార్లు పోతున్నాయ్. కారుల్లో మనుషులున్నారు...కుక్కపిల్లలు కూడా ఉన్నయ్.

రోడ్డుమీద స్కూటర్లు పోతున్నాయ్. ముందు సీట్లలో మగరాజా లున్నారు— వెనక సీట్లలో ఆడరాణు లున్నారు.

ఈవ్విధంగా సెంటర్లో నుంచుని రన్నింగ్ కామెంటరీ ఇస్తున్న రామారావు కళ్లముందు, హఠాత్తుగా అయిదు నక్షత్రాలు మెరిసినయ్ కళ్ళు నులుముకుని మళ్లీ చూసాడు. సందేహం లేదు.

కళ్లజోడు–సల్వార్ కమీజ్— మీర.

'ఆహా! ఏమి నా అదృష్టము' అని దేవుడికో నమస్కార బాణం వదేసి, మీర వెనుక బయల్దేరాడు రామారావు

మీర ముందు నడుస్తూంది. రామారావు వెనుక నడుస్తున్నాడు.

ఆమె ముందు వీడు వెనుక. !

ముందామె వెళ్తూంది. వెనుక వీ వెళుతున్నాడు.

వీడిముందామె. ఆమె వెనుక వీడు.

సడెన్గ ఏదో జరిగింది. మీర 'దొంగ! దొంగ! నా హేండ్‌బాగ్!' అని కంగరుగ అరిచింది.

దొంగ హేండ్‌బాగ్ పట్టుకుని రో మీద పరుగెత్తుతున్నాడు.

రోడ్‌మీద జనాలంతా ఎవరి పను వారు చూసుకుంటున్నారు సినిమాలోల!

సైడ్ రోడ్‌లో వస్తున్న కార్లాపేసాడు దొంగగారి కన్వీనియన్స్‌కోసం ట్రాఫిక్ పోలీస్. (దొంగతనం అతని డిపార్ట్‌మెంట్ కాదు. అతని డ్యూటీ కేవలం ( సిగ్నల్స్ ఇవ్వడమే.)

మీన నిస్సహాయంగా చ

సీనంతా తున్నంగా


రామారావు, అక్కడే ఆపి

రెక్క దొంగను వెంబడించా

చాలా భయంకరంగా జరిగింది పోరాటం
రామారావుకీ, దొంగకి పావుగంటసేపు.
దొంగ ఓడిపోయాడు.
మరుక్షణం పారిపోయాడు.
ఇంతలో రోడ్డుమీదున్న జనం, మీన, ట్రాఫిక్ పోలీసు రామారావుని చేరుకున్నారు.
రామారావు పర్సుని మీన కందించాడు. అప్రయత్నంగా ఆమె వేళ్ళు తగిలాయి.
వళ్ళు ఝల్లుమంది. హృదయంలో షాక్ తగిలింది.
మీన అతని కళ్ళల్లోకి మత్తుగా చూస్తే మెత్తగా నవ్వింది.
రామారావు హృదయం చిత్తయిపోయింది.
మరుక్షణం 'అబ్బా!' అన్నాడు రామారావు బాధగా — డొక్క తడుముకుంటూ.
ఎదురుగా వాడి బ్రదర్ నారాయణరావు కన్పించాడు నవ్వుతూ.
చుట్టూ చూసాడు—రూము. కిటికీ లోంచి సూర్యరశ్మి పడుతోంది.
'ఏమిట్రోయ్! మీనం, మీనం అని కలవరిస్తున్నావ్! చేపలకూర మీద మనసు పడిందేవిటి?' అన్నాడు నారాయణ నవ్వుతూ.

# ఫలించని ప్రేమ

''వెధవ నీచుకంపు జోకూ వీడూను,' అని తిట్టుకుంటూ లేచాడు రామారావు.
'అంతా కలా! ప్చ్! ఎంత స్వీట్ డ్రీమ్!'
అవ్విధంగా రాత్రంతా నక్షత్రాల్లో విహరించిన రామారావు, నీట్‌గా తయారయ్యి కాలేజీకి వెళ్ళాడు, అయిదు నక్షత్రాల్ని చూచి ఆనందించుటకు.
క్లాసులోకి అడుగు పెడుతూండగానే బ్రహ్మాండమయిన బల్బు వెలిగింది బుర్రలో. మీరా క్లోజప్ చూడాలంటే ఒకటే మార్గం. వెంటనే గప్‌చిప్‌గా వెళ్ళి అమ్మాయిల వెనుక కూర్చుండిపోయాడు.
కూర్చున్న మరుక్షణమే అర్థమైంది బుర్రలో వెలిగింది జీరోవాట్స్ బల్బని.
వెనుకనుంచి అంతా ఒకటే. సర్వం నలుపుమయం. కాకపోతే జుట్టులో వెరైటీ—సాఫీ జుట్టు, గిరజాల జుట్టు, వంకీ జుట్టు. ఇంకాపోతే ఇయరాభరణాల్లో వెరైటీ — రింగులు, జూకాలు, కాజాలు, వగైరా వగైరాలు.
అందు నక్షత్రాల్ని లొకేట్ చేసేప్పటికే అరగంట పట్టింది రామారావ్‌కి.
'ఛ! లాభం లేదు! సీటు మారిపోవాం,' అనుకుని లేచాడు. అతనితో పాటు క్లాసులో అంతా లేచారు.
'ఏమన్నా స్ట్రయికా, ఏటి?' అనుకున్నాడు. కాదు. కళ్ళజోడు పొట్టి మేష్టారు క్లాసులో కొచ్చేసారు.
'ఖర్మ!' అనుకుని కూర్చుండిపోయాడు.
తక్షణం బుర్ర ప్రేమాలోచనలో పడింది. వెంటనే మెదడు 'ప్రేమశర్మ' విరచితంబైన 'ప్రేమచంద్రిక' యందలి మొదటి భాగమగు 'ప్రేమలాభము' తెరచి చదవసాగింది.
ప్రేమించుటకు మొదటి స్టెప్పు పరిచయం చేసికొనుడు. మగపురుషులమైన మనము, మనకు మనమే వెళ్ళి ఆడువారికి మనకు మనమే మనలను పరిచయము చేసికొనినయెడల మనము మగపురుషులమై యుండియు ఆడుస్త్రీలకు మనము లోకువైపోదుము. కావున ఆడువారు, వారికి వారే మనవద్దకు వచ్చి, వారికి వారే వారలను మనకు పరిచయము చేసికొనునట్లు చెయ్యవలెను.'
ఇంతలో రామారావు డొక్కలో పొడిచాడు ప్రక్కనే ఉన్న నారాయణరావు.
డొక్కలో మండింది రామారావుకి.
'ఏరా, నా డొక్క నీకు చాలా కన్వీనియంట్‌గా ఉందా?' అంటూ కయ్యిమనబోయాడు.
'వన్ ట్వంటీ ఫోర్!' పొట్టి మేష్టారి పిలుపు వినిపించింది.
టక్కున నుంచుండి పోయాడు.
ప్రేమలాభంలో మునిగి ఉన్న మెదడు, నోటికి ఆర్డర్సు పంపడం మరిచిపోయింది.
'ఏం కావాలయ్యా?' గర్జించారు పొట్టి మేష్టారు కళ్ళజోడు క్రిందకు తోసి. కళ్ళజోడు పైసందులోంచి చూసి.
కంగారు గుర్రం కళ్ళాలు తెంపుకుని కంగాళీగా పరుగెత్తింది.
ప్రేమలాభంలోంచి సడెన్‌గా బయటపడ్డ మెదడు కన్‌ఫ్యూజ్ అయిపోయింది.
'ఎస్సార్! వన్ ట్వంటీ ఫోర్ సార్! అయామ్ సార్! హిహిహి! ప్రెజెంట్ వన్ ట్వంటీ ఫోర్ సార్! నేనే సార్ ...'
కళ్ళజోడు మాస్టారు కళ్ళజోడు తీసి నవ్వారు.
క్లాసులో మిగతా వాళ్ళంతా పడీ



ఇంత ఎత్తుగా ఎగురుతున్నామేం బ్రదర్? క్రింద భూమే కనుపించడం లేదే!!

[illegible]

గలను. సిగ్గు లేకుండా మిష్టు వెధవ లాగ వాళ్ళు పారవేసినవి తెచ్చుకున్నాడు ఏం? మనకి లేదా? మనం కొనుక్కో లేమా? ఎలాగైతేనేం గొప్పవాళ్ళమని మన మీద జాలి తల్చారు. ఛీ. ఏమైనా సరే. అవి ఇంట్లో ఉండడానికి వీలు లేదు.' అని యిల్లెగిరిపోయేలాగ కేకలు వేయసాగారు. తల్లి చాటునున్న కొడుకు వేపు కళ్లెర్రచేసి చూస్తూ—

'నా పరువు తీశావు వెధవా. వాటిని వాళ్ల ముఖాన తగలవేసిరా. లేకపోతే తిండి పెట్టను' అని శాసిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు.

భర్తను ఎదురించలేక కన్నీళ్లు పెట్టుకుంటూ చూస్తున్న తల్లి ఒళ్లో వెక్కుతూ తల దూర్చాడు చంద్రశేఖరం. ఏడ్చి ఏడ్చి కళ్ళు వాచిపోయాయి దెబ్బల కంటే తండ్రి అన్నమాటలకు ఆ పసివాని హృదయం విల విలలాడిపోయింది. రాత్రంతా నిద్రలో ఉలిక్కిపడి లేస్తూనే ఉన్నాడు. 'ఎత్తుకు రాలేదు. కొన్నాకండి.' అని మాట మాటికి కలవరిస్తూనే ఉన్నాడు. తెల్లవారగానే జోళ్ళు తిరిగి యిచ్చివేశాడు.

మెట్రిక్‌దాకా జోళ్ళు లేకుండా గడిచి పోయింది. రవి జోళ్ళు తొడుక్కుని నడిచి నప్పటి మధురానుభూతులు హృదయంలో చెరగరానివిగా అంకితమైపోయాయి. అప్పుడప్పుడు తల్చుకున్నప్పుడు ఒళ్లు పరవశిస్తుంది. (ముగింపు పైవారం)

కూరలూ గుణాలూ:

# నీరుల్లి

ముఖ్యంగా వడితో కూడిన వంటల్లో నీరుల్లిపాయల వాడకాన్ని నిషేధించేవాళ్ళు మన సమాజంలో ఈనాటికీ చాలా మంది వున్నారు.

నిజానికి నిషేధించాల్సినంతటి మహా పాపం ఈ నీరుల్లిపాయలు ఏవి చెయ్యలేదు!

'ఉల్లి చేసేటంతటి మేలు తల్లికూడా చెయ్యలేదు!' అనే సంగతి మన పూర్వీకులకు బాగానే తెల్సు.

అయినాసరే యీ నీరుల్లిపాయల వాడకం పై కొన్ని ఆంక్షలు విధించేరు!.....

ఇవి శరీరానికి చలవనిస్తాయి. నరాలకు బలాన్ని చేకూరుస్తాయి. పైత్య శాంతిని చేకూరుస్తాయి. మలిన రక్తాన్ని శుభ్రపరిచే టందుకు తోడ్పడుతాయి. నరాలకు మంచి ఉత్తేజాన్ని కలుగచేస్తాయి. శరీరానికి మంచి బలాన్ని కాంతిని ప్రసాదిస్తాయి. వీర్యాన్ని వృద్ధి పొందిస్తాయి. ఇంద్రియాలకు చురుకుదనాన్ని కల్గిస్తాయి. రక్తనాళాలను శుభ్రపరుస్తాయి. దుర్గుణాలు గల కూరలయొక్క దుర్గుణాలను పోగొట్టే గుణం వీనికున్నది. అందుకనే చాలా కూరల్లో ఉల్లిపాయలు వేసి వండుతారు. మూత్రం ద్వారా రక్తం పడేవ్యాధి గల వారికి నీరుల్లిపాయలు మంచి పథ్యమయినవి. మూత్రంలోని సుద్దను విడగొడతాయి. వీని రసం మూత్రపు సంచిలో పుట్టే రాళ్ళను తొలగిస్తుంది.

శ్లేష్మం, దగ్గు, అజీర్ణం, మేహం ఉన్న వాళ్ళు నీరుల్లపాయలు తిన్నట్లయితే ఆయా జబ్బులు కొంత వరకూ తగ్గుతాయి.

సరిగ్గా రాత్రుళ్ళు నిద్రపట్టని వాళ్ళు, ప్రతీరోజూ సాయంత్రంవేళ తగినన్ని పచ్చి నీరుల్లిపాయలు తిన్నట్లయితే నిద్ర పడుతుంది నిద్ర తెచ్చే గుణం వీనికున్నది.

బహిష్టు సమయంలో బుతురక్తం కొంత మంది స్త్రీలకు సరిగ్గా జారీకాదు. అట్టివారు రోజూతగినన్ని నీరుల్లిపాయలు తినడం మంచిది. బుతురక్తం బాగా జారీ చేసే గుణంవీనికున్నది.

వీటిని మెత్తగానూరి శరీరానికి పూసినట్లయితే స్కర్వీ లనే వ్యాధి తగ్గుతుంది.

చెవిపోటువంటి కర్ణరోగాలకు కూడా యివి అమోఘంగా పని చేస్తాయి. వీటి రసాన్నిగాని, వీటి మధ్యలోవుండే పాయలు ఉడికించి తీసిన రసాన్నిగాని చెవిలో వేసినట్లయితే చెవిపోటు, తదితర కర్ణవ్యాధులు తగ్గుతాయి.

అమితవేడివల్ల వచ్చే నొప్పులతో బాధపడే వారు, ఉల్లిపాయల రసంలో ఆవనూనెను సరిసమానంగా కలిపి, దానితో నొప్పులున్న దగ్గర మర్దించినట్లయితే నొప్పులు తగ్గుతాయి.

ఒకవేళ మనం తినే మాంసంలో ఏదైనా దోషం వున్నట్లయితే దోషాన్ని ఉల్లిపాయలు హరిస్తాయి. అంచేత మాంసంలో ఉల్లిపాయలు వేసి వండడం సర్వదా శ్రేయస్కరం. మాంసంలో వేసి వండిన ఉల్లిపాయలు మంచి బలాన్ని, ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి.

నీరుల్లిపాయలు కొన్ని రకాల క్రిమికీటకాదుల విషానికి విరుగుడుగా పని చేస్తాయి ముఖ్యంగా తేలు విషానికి బాగా పనిచేస్తాయి.. ఎవరికైనా తేలు కుట్టిందనుకోండి.. వెంటనే కొన్ని నీరుల్లిపాయల్ని రోటిలో రుబ్బి —వాటి రసాన్ని సుమారు అర అవున్సు తీసి — ఎవరికైతే తేలు కుట్టిందో వారిచే ఆ రసాన్ని త్రాగించండి. మరికొన్ని నీరుల్లిపాయలను ముద్దగా నూరి ఆ ముద్దను ఒక శుభ్రమైన గుడ్డలో మూటకట్టి తేలుకుట్టిన వ్యక్తికి వాసన చూపించండి. పెద్ద ఉల్లిపాయలు రెండు ముక్కలుగా కోసి ఆ ముక్కపై సున్నపు పొడి జల్లి తేలుకుట్టిన చోట ముక్కతో బాగా రుద్దండి. చాలా వేగంగా విషం విరిగి బాధ తగ్గుతుంది. హాయిగా నిద్ర పడుతుంది కూడాను.

రక్తమువడే మూలవ్యాధితో బాధపడేవారు 15 గ్రాముల ఉల్లిపాయల రసంలో ఒక ఔంచాడు పంచదార కలిపి కొన్నాళ్ళపాటు తీసుకున్నట్లయితే రక్తం పడడం చాలా శీఘ్రంగా కడుతుంది.

మలేరియా జ్వరంతో బాధపడేవారు రెండు మూడు మిరియపు గింజలతో ఒక ఉల్లిపాయను ఉదయం, సాయంత్రం తిన్నట్లయితే మలేరియా జ్వరం తగ్గుతుంది.

ఎవరికైనా మూర్ఛవచ్చినప్పుడు ఉల్లిపాయల రసాన్ని ముక్కులో కాస్త పిండండి. తెలివి వస్తుంది.

వీని రసం కళ్ళలో పిండిన కండ్లకలక, నీరు కారడం, రేచీకటి తగ్గుతాయి.

ముక్కులో పిండితే ముక్కు వెంబడి నీరు కారడం తగ్గుతుంది.

ఉల్లిపాయలతో పండ్లపై రుద్దిన—పండ్ల వెంట కారు చీము, రక్తము అరికట్టబడును. పండ్లనొప్పులు తగ్గుతాయి.

కాళ్ళు చేతులు, తిమ్మిరెక్కరాటు, దురద ఉన్నట్లయితే నీరుల్లిపాయలు నూరి కాళ్ళకు చేతులకు బాగా మర్దించినట్లయితే అవి తగ్గుతాయి.

ఏడెనిమిది గ్రాముల మెంతులు, సన్నగా తరిగిన ఉల్లిపాయ ముక్కలు, అరతులం వెన్న కలిపి ప్రతిరోజు ఉదయం సాయంత్రం తిన్నట్లయితే గ్రహణి, రక్తగ్రహణి కడతాయి.

ఉల్లిపాయల్ని కుమ్ములో ఉడికించి—ఆ ముద్దను సెగ్గడ్డలపై కట్టినచో—, అవి త్వరగా చీముపట్టి చితుకుతాయి. ఇంకా ప్రారంభ దశలో వున్న సెగ్గడ్డలకు పచ్చినీరుల్లిపాయల ముద్ద కడితే— గడ్డలు మరి పెద్దవవకుండా అణగారి పోతాయి.

ఇవి యిన్ని విధాలుగా మానవ శరీరానికి మేలు చేస్తున్నాయికదా అని అమితంగా తింటే హాని చేస్తాయి!

అతిగా తింటే ముఖ్యంగా బుద్ధి మాంద్యాన్ని కలుగజేస్తాయి. ఉష్ణతత్వం గలవారికి తలనొప్పిని కలుగజేస్తాయి. కడుపులో క్రిములను జనింపజేస్తాయి.

వీని దుర్గుణాలకు విరుగుళ్ళు:— 1 నీళ్ళతో కడగడం, 2. సిరికాలో ఊరవేయ 3 పులుసులో వేసి వండడం, 4. [illegible] వేయించడం.

సేకరణ:- [illegible]